# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 217 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 217 26-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


### “అంతు చూస్తాం.. పీకలు కోస్తాం”..

## ఏమిటండీ ఈ మాటలు?


### వైకాపా నేతల తీరుపై అయ్యన్నపాత్రుడు ఆగ్రహం

వైకాపా నేత జగన్.. ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ ప్రతిపక్ష హెూదా అడుగుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. వైకాపా నేతలు ఇటీవల చేస్తున్న ‘రప్పా రప్పా’ డైలాగులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్టీఆర్ హయాం నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని స్పీకర్ అన్నారు. వైకాపా సభ్యులు సభకు రాకుండానే ప్రశ్నలు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గౌతు లచ్చన్న పార్టీ తరఫున 64 మంది ఎన్నికైతే ప్రతిపక్ష హెూదా ఇచ్చారని.. అయితే సభ్యులు కొందరు పార్టీ మారిన నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష హెూదాను స్వయంగా వదులుకున్నారని గుర్తు చేశారు.

## ఇక నుంచి ప్రతి ఏడాది..

# డీఎస్సీ నోటిఫికేషన్

## అదుర్స్ అనిపించిన మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ



- దీని కోసం ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సిన అవసరంలేదు: నారా లోకేశ్ కు చెప్పిన సీఎం చంద్రబాబు
- మెగా డీఎస్సీ విజేతలకు నియామకపత్రాలు అందించిన సీఎం చంద్రబాబు
- 150 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేసిన మంత్రి లోకేశ్ బృందానికి అభినందనలు




అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇక నుంచి ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరుద్యోగులు, ఈ ఏడాది డీఎస్సీలో క్వాలిఫై కాని వారంతా ప్రిపేర్ అవుతూ ఉండాలని సూచించారు. ఇకపై క్రమం తప్పకుండా డీఎస్సీ నిర్వహిస్తామని... దాని కోసం ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారా లోకేశ్ కు సీఎం చంద్రబాబు చెప్పారు. మెగా డీఎస్సీలో విజేతలకు ఉపాధ్యాయ పోస్టుల నియామక పత్రాలను జారీ చేసే కార్యక్రమం గురువారం రాష్ట్ర సచివాలయం సమీపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు



- తరువాయి 2లో..



## తిరుమలలో భక్తులకు నూతన వసతి సముదాయం

**భక్తుల రద్దీ, క్యూలైన్ నిర్వహణ సహా పర్యవేక్షణకు సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్**

**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు**

తిరుమల సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు నూతన వసతి సముదాయం అందుబాటులోకి వచ్చింది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు భక్తుల కోసం నిర్మించిన నూతన వసతి సముదాయం వేంకటాద్రి నిలయాన్ని ప్రారంభించారు. ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ కాంప్లెక్సు-5ను రూ.102 కోట్ల వ్యయంతో టీటీడీ నిర్మించింది. ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా తిరుమల వచ్చిన భక్తులకు వసతి కల్పించేందుకు నూతన వసతి సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఒకేసారి 4 వేల మంది భక్తులకు ఉచిత వసతి సౌకర్యం కల్పించేలా దీన్ని సిద్ధం చేశారు. 16 డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ సెంటర్-5ను తీర్చిదిద్దారు. ఒకేసారి 80 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు వీలుగా కల్యాణ కట్టను కూడా ఈ పీఏసీ-5 ప్రాంగణంలో టీటీడీ ఏర్పాటు చేసింది. ఒకేసారి 1400 మంది భక్తులు భోజనం చేసేందుకు వీలుగా ఈ కాంప్లెక్సులో రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. ఈ వసతి సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి సీఎం చంద్రబాబు భవనాన్ని పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్లోకి వెళ్లిన సీఎం, ఉపరాష్ట్రపతి బుకింగ్ జరుగుతున్న విధానాన్ని తెలుసుకున్నారు. ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను సీఎం చంద్రబాబు అందించారు. ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన వేస్ట్ కలెక్షన్ యంత్రాన్ని ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి ఆసక్తిగా పరిశీలించారు. తిరుమల పోటులో ప్రసాదం తయారీ కోసం వినియోగించేందుకు ఏఐ ఆధారిత సాంకేతికతతో అందుబాటులోకి తెచ్చిన కొత్త సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. ఈ యంత్రాల సాయంతో ప్రసాదంలో నాణ్యత పెంచడంతోపాటు... తక్కువ సమయంలో ఎక్కువ ప్రసాదాన్ని సిద్ధం చేసే అవకాశం కలుగుతుందని అధికారులు వివరించారు.

**టెక్నాలజీతో క్యూలైన్ల నిర్వహణకు ఐసీసీ సెంటర్**

శ్రీవారి దర్శనం కోసం భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వైకుంఠం క్యూకాంప్లెక్సులో

- తరువాయి 2లో..

## అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేల గైర్హాజరుపై సీఎం చంద్రబాబు తీవ్ర గ్రహం


**సమావేశం మొదలైనప్పుడు సభలో కేవలం 30 మంది సభ్యులే హాజరు**

**గైర్హాజరైన ఎమ్మెల్యేలను ఫోన్లు చేసి పిలిపించిన చీఫ్ విప్**

**వచ్చినవారిలోనూ కొందరు మధ్యలోనే వెళ్లిపోవడంతో సీఎం అసహనం**

**సభ్యులు పూర్తి స్థాయిలో హాజరు కావాలని స్పీకర్ కూడా హెచ్చరిక**

**కూటమి ఎమ్మెల్యేలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చంద్రబాబు ఆదేశం**



అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలకు సభ్యులు సరిగా హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు ఎమ్మెల్యేల గైర్హాజరు, వచ్చినా మధ్యలోనే వెళ్లిపోతున్న తీరుపై ఆయన తీవ్ర అసహనం ప్రదర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో సభ్యుల బాధ్యతారాహిత్యాన్ని సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.

వివరాల్లోకి వెళితే, శాసనసభ సమావేశం

- తరువాయి 2లో..

## నక్సల్స్ పాత సిద్ధాంతాన్ని కొనసాగించవద్దు : చంద్రబాబు

అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



జగన్ ప్రభుత్వంలో మొదటి బాధితుడు తానే అని సీఎం చంద్రబాబు అన్నారు. నేడు ఆయన అసెంబ్లీలో ప్రసంగించారు. జగన్ అధికారంలో ఉండగా.. పవన్ కల్యాణ్ ను కూడా హైదరాబాద్ నుంచి రాకుండా అడ్డుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటనలు అనేకం ఉన్నాయని చంద్రబాబు అన్నారు. తనది కక్ష రాజకీయాలు కాదని.. బాధ్యత కలిగిన నాయకుణ్ణి కాబట్టే ప్రజలు నాలుగో సారి తనని సీఎం గా ఎన్నుకున్నారన్నారు. ఈ సందర్భంగా అలిపిరి యాక్సిడెంట్ గురించి ఆయన ప్రస్తావించారు. ‘2003 లో అలిపిరిలో యాక్సిడెంట్ అయింది.. నేను మరో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నాం.. యాక్సిడెంట్ తర్వాత నేనే లేచి అంబులెన్స్ లో పడుకున్నా.. ఏమి జరిగింది అన్నాను.. నక్సల్స్ బ్లాస్ట్ అన్నారు.. 23 క్లైమోర్ మైన్స్ బ్లాస్ట్ చేసినా నేను బయట పడ్డ.. వేంకటేశ్వర స్వామి మహిమ ఉందా అంటే.. ఉందనే చెప్పాలి’ అని సీఎం అన్నారు. నేనేం నక్సల్‌కు వ్యతిరేకమా..? కాదు.. నక్సల్ ఇంకా పాత సిద్ధాంతాన్ని కొనసాగించ వద్దని అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు చెప్పారు. నక్సల్స్ ని జన జీవన స్రవంతి లోకి రండి అని తాను ఆనాడే చెప్పినట్లు చంద్రబాబు తెలిపారు. కానీ తాను భయపడలేదని.. రాష్ట్రం కోసం నా ప్రాణం పోయినా పర్వాలేదు అని నాడు చెప్పానని గుర్తు చేశారు. రాయలసీమలో ఫ్యాక్షన్ లేకుండా చెయ్యాలి అనుకున్న%ొ% పరిటాల రవిని ఆఫీస్ లో చంపేశారు.. వాళ్ళు చేసిన

- తరువాయి 2లో..

## అసెంబ్లీ ప్రాంగణంలో అనెక్స్ భవనాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన వ్యవస్థ ప్రాంగణంలో నిర్మించిన అనెక్స్ భవనాన్ని గురువారం రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంత్రులు పయ్యావుల కేశవ్, పి.నారాయణలతో కలిసి ప్రారంభించారు. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్లో స్పీకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈభవనాన్ని అన్ని హంగులతో పునరుద్ధరించేందుకు సుమారు 5కోట్ల రూ.లు వ్యయం అవుతుందని అంచనా వేయగా ఈ-టెండరింగ్ విధానం ద్వారా కేవలం 3కోట్ల 57 లక్షల రూ.లకే నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈభవనం గ్రౌండ్ ఫ్లోర్లో మీడియా సమావేశాలకు వీలుగా సుమారు 100 మంది మీడియా ప్రతినిధులు కూర్చునే విధంగా మీడియా హాల్,ఈహాల్ ను ఆనుకుని డైనింగ్ హాల్,కిచెన్ నిర్మించామన్నారు.అదే విధంగా మొదటి అంతస్తులో ప్రభుత్వ చీఫ్ విప్ సహా 16 మంది ప్రభుత్వ విప్ ల చాంబర్లను,ఒక వెంయింటింగ్ హాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈభవనంలో నిర్మాణాలను సకాలంలో కల్పించేందుకు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి.నారాయణ,రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ ఎంతో సహకరించారని అదే విధంగా అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్,సిఆర్డిఏ అధికారులు నిరంతరం పర్యవేక్షించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- తరువాయి 2లో..

## గోదావరికి మళ్లీ వరద

**ఏలూరు జిల్లాలో 12 గ్రామాలకు నిలిచిన రాకపోకలు**



అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నిన్నటి వరకూ తగ్గుముఖం పట్టిన గోదావరి వరద గురువారం నుంచి మళ్లీ పెరుగుతోంది. బుధవారం భద్రాచలంలో 30 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం గురువారం 37 అడుగులు దాటింది. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కుక్కునూరు-దాచారం మధ్య గుండేటి వాగు కాజే వేపైకి వరద నీరు చేరడంతో వాగు అవతల ఉన్న 12 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. వేలేరుపాడు మండలంలో యడవల్లి వద్ద

- తరువాయి 2లో..

## ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు మండలి ఆమోదం

### మార్పులు చేయాలంటూనే వైసిపి మద్దతు

అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




రాష్ట్రంలో షెడ్యూలు కులాల వర్గీకరణ బిల్లుకు శాసన మండలి గురువారం ఆమోదం తెలిపింది. ప్రధాన ప్రతిపక్షం ఈ బిల్లులో కొన్ని సూచనలు, సవరణలు చేయాలని చెబుతూనే బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. తొలుత సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్‌సి వర్గీకరణకు ప్రభుత్వం చట్టం రూపొందించిందన్నారు. రాష్ట్రంలోని ఎస్‌సిల్లో 59 ఉప కులాలను నాలుగు కేటగిరిలుగా విభజిస్తూ మొత్తం 15 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు వీలుగా ప్రజాభిప్రాయ సేకరణకు నియమించిన సీనియర్ ఐఎఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికను అనుసరించి గతంలోనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. తరువాత ఈ ప్రక్రియను చట్టబద్ధం చేసేందుకు బిల్లును రూపొందించామన్నారు. ఎమ్మెల్సీ పండుల రవీంద్ర నాథ్ మాట్లాడుతూ ఎస్‌సిలను కులాల వారీగా విభజించడం దురదృష్టకరమన్నారు. దగ్గరగా ఉన్న కులాల మధ్య దూరం పెంచారన్నారు. తాజా పరిణామాలతో మాల, మాదిగ కులాల మధ్య అంతరాలు పెరిగాయన్నారు. ఇరు తరగతుల మధ్య సయోధ్య పెంచాలన్నారు. కొన్ని రాజకీయ శక్తులు వీరి మధ్య ఐక్యత ఉండకూదని కోరుకుంటున్నాయన్నారు. అయినా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ ఎం.అరుణ్‌కుమార్ వైసిపి హయంలోనే సామాజిక న్యాయం జరిగిందని ఇరు తరగతులకు అన్ని అంశాల్లో న్యాయం జరిగిందన్నారు. సామాజిక న్యాయం కోసం బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ షెడ్యూలు

- తరువాయి 2లో..



## జిఎస్టి 2.0 ప్రయోజనాలపై దసరా నుండి దీపావళి వరకు నెలరోజుల ప్రచార కార్యక్రమం

అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు అనగా దసరా నుండి దీపావళి వరకూ ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.జిఎస్టి 2.0 ప్రయోజనాలపై కార్యదర్శులకు అవగాహన కల్పించేందున్కు గురువారం రాష్ట్ర సచివాలయంలో సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్టే ఈనెల 22 నుండి అమలులోకి వచ్చిన

- తరువాయి 2లో..

# తిరుమల కొండపై భక్తులకు అందుబాటులోకి కొత్త సౌకర్యాలు

- ఉపరాష్ట్రపతి, సీఎం చేతుల మీదుగా వేంకటాద్రి నిలయం ప్రారంభం
- భక్తుల కోసం అత్యాధునిక వసతి సముదాయం
- లడ్డూ నాణ్యతను పర్యవేక్షించేందుకు కొత్త యంత్రం
- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు నారా లోకేశ్, ఆనం, అనగాని



**తిరుమల, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తిరుమల శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి పలు కీలక అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన 'వేంకటాద్రి నిలయం' యాత్రికుల వసతి సముదాయాన్ని (పీఏసీ–5) ఉపరాష్ట్రపతి, సీఎం లాంఛనంగా ప్రారంభించారు. దీంతో పాటు, శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యతను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన విజన్ బేస్డ్ స్టోరింగ్ మెషిన్‌కు కూడా శ్రీకారం చుట్టారు. అంతకుముందు, ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రికి టీటీడీ అధికారులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసిన అనంతరం వారు భవనాన్ని కలియతిరిగి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్ పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్–1లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బుధవారం రాత్రి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పద్మావతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయిన విషయం తెలిసిందే.















# ప్రతిరోజు కొంత సమయం శ్రమదానం చేస్తే ఆరోగ్య వంతమైన, నవసమాజం ఏర్పడుతుంది

## -ప్రతి పండగ సంతోషాలు మధ్య పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి -ఎక్కడ పరిశు భ్రత ఉంటుందో అక్కడ పండుగలు ఆనందం రెట్టింపు అవుతాయి -ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ యండి బి.అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...







**ఏలూరు,సెప్టెంబరు 25,(తెలుగురాష్ట్రం విలేకరి)**

స్థానిక పంపుల హెడ్ వాటరు వర్క్స్ వద్ద గురువారం "స్వచ్ఛతా హి సేవ – 2025" భాగంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" అనే థీమ్‌తో ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ యండి బి.అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా మొక్కలు నాటి, చెత్తచెదారం వేరివేసి ప్రత్యేక శుభ్రతా డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ యండి బి.అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న "స్వచ్ఛతా హి సేవ – 2025" కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" అనే థీమ్‌తో పంపుల హెడ్ వాటరు వర్క్స్ లో అందరుకలిసి ప్రత్యేక శుభ్రతా డ్రైవ్‌లో పాల్గొనుట ప్రతి ఒక్కరిలో ఆలోచన, స్ఫూర్తి కలగడం ఏలూరు జిల్లాలో పాల్గొనుట నాకు ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. కనీసం రోజుకు కొంత సమయం కేటాయించి స్వచ్ఛందంగా ముందుకువచ్చి శ్రమదానంలో పాల్గొంటే ఆరోగ్యవంతమైన పట్టణాలు, గ్రామాలుగా కళకళ లాడతాయని అన్నారు. అనాడు పూజ్యబాపూజీ ఆలోచన, ఈ రోజు దేశ ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను మనం ఆచరించి ముందుకు అడుగులు వేయాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన భారతదేశంగా తీర్చిదిద్దుకునే అవకాశం మన చేతుల్లోనే ఉందన్నారు. ఎక్కడ పరిశుభ్రత ఉంటుందో అక్కడ పండగలు ఆనందం రెట్టింపు అయ్యి, సంతృప్తి కలుగుతుందన్నారు. మంచిసేవలు అందించిన క్లాప్ మిత్రాలకు అక్టోబరు 02వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే విజయవాడలో సభలో బహుమతులు, సన్మానాలు చేసి గౌరవిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ – 2025 కార్యక్రమం జిల్లా అంతటా పరిసరాలు పరిశుభ్రత, మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఒక్క రోజుతో పరిమితం కాకుండా ప్రతిరోజు కొంత సమయం కేటాయించి నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థి దశనుండే పరిసరాలు పరిశుభ్రత, మొక్కలు నాటుట, పర్యావరణం పట్ల అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చెత్త వేసి క్లీన్ చేయడం కన్నా ముందే తగిన జాగ్రత్తలు తీసుకుని చెత్తను డస్ట్ బిన్నులో వెయ్యడం ద్వారా పట్టణాలకు, గ్రామాలకు ఎంతో మేలు చేసినవారము అవుతామని తెలిపారు. ఎప్పటికప్పుడు చెత్తను తీసి పరిసరాలను శుభ్రపరచడం వలన, మనకు ఆరోగ్యంతో పాటు చెత్తను తరలించే ఖర్చులు తగ్గుతాయని, ఆ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడానికి అవకాశం కలుగుతుందిని స్పష్టం చేశారు. ఏ కార్యక్రమం చేపట్టినా తొలి అడుగు మనతోనే ప్రారంభించి చేయిచేయి కలిపి ముందుకు సాగితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్య వంతమైన స్థిరమైన ఆహార అలవాట్లు, మన ఇంట, చుట్టుప్రక్కల, పనిచేసే చోట పరిశుభ్రత తప్పక పాటించి స్వర్ణఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగులు వెయ్యాలని జిల్లా కలెక్టరు వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిప్యూటీ కమీషనరు బి.శివారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఏలూరు యుడిఏ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాదు, మార్కెట్ యార్డు చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కో–ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, కార్పొరేటర్లు పాము పద్మ, మున్నల కేదారేశ్వరి, వంకదార ప్రవీణ్ కుమార్, సంపన శ్రీనివాసు, లక్ష్మణరావు, మెప్మా సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు, నగరపాలకసంస్థ ఉద్యోగులు, వార్డు సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు, తదితరులు పాల్గొన్నారు.

# హాట్ టాపిక్ గా మారిన బాలయ్య కౌంటర్


**అమరావతి సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



నేడు ఏపీ అసెంబ్లీలో లా అండ్ ఆర్డర్‌పై చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా బాలయ్య అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. సినీ ప్రముఖులకు జగన్ అపోయింట్మెంట్ ఇవ్వలేదని.. చిరంజీవి గట్టిగా అడిగితే ఇచ్చారని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యపై బాలకృష్ణ స్పందించారు. చిరంజీవి గట్టిగా ఆడిగితే జగన్ అపోయింట్మెంట్ ఇచ్చారనడం అబద్ధం అన్నారు. కామినేని అసత్యాలు చెప్తున్నారన్నారు.. అంతే కాదు.. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఉద్దేశించి సైకో అంటూ వ్యాఖ్యానించారు. "సైకోని ఇండస్ట్రీ నుంచి కొందరు కలవడానికి వెళ్లినప్పుడు చిరంజీవి గట్టిగా అడిగితేనే జగన్ వచ్చారు అనడం అబద్ధం. గట్టిగా ఎవ్వరూ అడగలేదు. సినిమా ఇండస్ట్రీ మినిస్టర్‌ను కలవమన్నారు. చిరంజీవి గట్టిగా అడగడం వల్లే జగన్ వచ్చాడట.. అలా ఎవ్వరూ అడగలేదు. ఫిలిం డెవలప్మెంట్ లిస్ట్ తయారు చేయమని ఓ ఇన్విటేషన్ నాకూ వచ్చింది. అందులో నా పేరును తొమ్మిదివ ప్లేస్‌లో వేశారు. నా పేరును తొమ్మిదవ ప్లేస్‌లో వేసింది ఎవరు అని మంత్రి కందులను అడిగాను. మమ్మల్ని గౌరవించరా?" అని కౌంటర్ ఇచ్చారు.

# ఉపరాష్ట్రపతి, సీఎంతో కలిసి తిరుమలలో వేంకటాద్రి నిలయం వసతి సముదాయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

**తిరుమల సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



తిరుమలః తిరుమలలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి వేంకటాద్రి నిలయం వసతి సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తుల కోసం నూతనంగా నిర్మించిన వేంకటాద్రి నిలయం యాత్రికుల వసతి సముదాయం(పీఏసీ–5)తో పాటు శ్రీవారి ప్రసాదమ్స్ ఇన్ గ్రెడియంట్స్- విజన్ బేస్డ్ స్టోరింగ్ మెషిన్(లడ్డూ నాణ్యత యంత్రం) ను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా భవనం ప్రాంగణానికి చేరుకున్న రాధాకృష్ణన్, చంద్రబాబునాయుడుకు మంగళవాయిద్యాలతో అధికారులు ఘనస్వాగతం పలికారు. శ్రీ వేంకటేశ్వరస్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి వేంకటాద్రి నిలయం(పీఏసీ–5) ను లాంఛనంగా ప్రారంభించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవనం మొత్తం కలియతిరిగి భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్ ను ఉపరాష్ట్రపతితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుతో కలిసి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్ అనంతరం సీఎం చంద్రబాబుతో కలిసి తిరుమల వైకుంఠం క్యూకాంప్లెక్స్–1 లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ICCC) ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బుధవారం రాత్రి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం పద్మావతి అతిథి గృహంలో సీఎం చంద్రబాబుతో కలిసి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఫార్మసీ ఆఫీసర్ కు ఘన సన్మానం



**కూనవరం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):** కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గురువారం నాడు ప్రపంచ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావును వైద్యాధికారులు, వైద్య సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మసీ కీలకమైందని ఆ భాధ్యత లు నిర్వర్తించే ఫార్మసీ ఆఫీసర్ ల సేవలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే రోజున మన ఫార్మసీ ఆఫీసర్ జోగారావును సన్మానించుకోవడం అభినదనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా. తేజ, హెడ్ నర్స్ బొజ్జి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది దుర్గమ్మ, రాజమణి, దేవి ప్రసన్న, రమేష్, రవితేజ, అఖిల్, బాపిరాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన శిరీషాదేవి




**కూనవరం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేఖరి):** వైవిద్య భరితమైన పాత్రల్లో మెప్పించటం నందమూరి బాలకృష్ణ సొంతం అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీష అన్నారు. శాసనసభ సమావేశల్లో ఉన్న ఆమె గురువారం హిందూ పురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావుకు తూర్పు ఏజెన్సీతో గల అవినవభావ సంభందం గూర్చి ముచ్చటించారు. అలాగే ఏజెన్సీకి ఎన్టీఆర్ అందించిన సేవలపై కొనియాడారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అలాగే త్వరలో విడుదల కాబోయే అఖండ-2 చిత్రం సూపర్ డూపర్ హిట్ కావాలని ఆకాంక్షి%శీ%చారు.

# స్వలాభం కోసమే నేవీ డిపోను వ్యతిరేకిస్తున్నారు



**జీలుగుమిల్లి, సెప్టెంబర్25 (తెలుగురాష్ట్రం విలేఖరి) :** కొంత మంది నాయకులు స్వలాభం కోసమే నేవీ ఆయుధ డిపో నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి ఆరోపించారు.గురువారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేవీ డిపో నిర్మాణంతో ఇక్కడ గిరిజనులకు ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ డిపో నిర్మాణంలో ఎమ్మెల్యే బాలరాజు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేస్తున్న కృషి వెలకట్టలేనిది అన్నారు. ఎంతో వెనుకబడి ఉన్న ఈ ప్రాంతం ఈ డిపో నిర్మాణంతో అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ డిపో నిర్మాణానికి అడ్డు తగులుతున్న స్వార్థ శక్తులు తమ ప్రయత్నాన్ని విరమించి అభివృద్ధి కోసం చేయి చేయి కలపాలన్నారు. ఈ డిపో నిర్మాణం వల్ల గిరిజన చట్టాలకు ఎలాంటి ఇబ్బంది కలగదని తెలిపారు. దేశ రక్షణ కోసం నిర్మించబోయే ఈ ప్రాజెక్టు నిర్మాణం సాకారం అయితే ఈ దేశం కోసం మనం ఎంతో త్యాగం చేసిన వారమవుతావని ఆమె అన్నారు. అనంతరం పీఎం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కరిబండి నాగరాజు, చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, గుడ్ల రాంబాబు, యు. సూర్య చంద్రం, గుజ్జు ప్రసాద్, దామిశెట్టి సాయి విశ్వనాథ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ ఉపాధ్యాయ శత జయంతి వేడుకలు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):** భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక నేత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను అధ్యక్షుత వహించారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పుష్పాంజలి ఘటించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవలను కొనియాడారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుడు దీన్ దయాళ్ అని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐన%శీ% బాలకృష్ణ, ఆత్మనిర్భర్ భారత్ ఇంచార్జి రామగాని సత్యనారాయణ, చిట్యాల రాంబాబు, పాటే నాగేశ్వరరావు, రూరల్ మండల మాజీ అధ్యక్షులు పత్స రామకృష్ణ, ముళ్ళపూడి రత్నాజీ, చిక్కాల చిరంజీవి, ఓబిసి జిల్లా కార్యదర్శి మారిసెట్ నరసింహమూర్తి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, గరగ ప్రసాద్, కంచర్ల రాజా, ఇమ్మంది బెనర్జీ, చెరుకూరి గంగాధర రావు, కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ, గోకా మహాలక్ష్మి, సన్నిధి లక్ష్మీదుర్గ, కళ్యాణి, కర్రి విజయ, ఎలిశెట్టి జయప్రకాశ్, పిన్నింటి రామకృష్ణ, ఎగ్గిన సాయి, తుమరాడ చిన్నా, జామి ప్రవీణ్, ఉండవల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# జిఎస్టీ తగ్గింపు.. ప్రజల ఆర్థిక భద్రత..

## -నరేంద్ర మోడీ చారిత్రాత్మక నిర్ణయం-రిలయన్స్ మాల్ ను సందర్శించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):** దేశంలో వస్తు సేవల పన్ను రేట్లు (జిఎస్టీ)ను ప్రధాని నరేంద్ర మోదీ తగ్గించి చరిత్రత్మాక నిర్ణయంతో ప్రజలకు ఆర్థికభద్రతను పెంపొందించారని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ప్రశంసించారు. జిఎస్టి తగ్గింపు అమలు తీరును పరిశీలించేందుకు గురువారం తాడేపల్లిగూడెం వచ్చిన కేంద్రమంత్రి స్థానిక రిలయన్స్ స్మార్ట్ మాల్ లో నిత్యవసర వస్తువులు, వినియోగ వస్తువుల ధరలను పరిశీలించారు. మాల్ లోని సిబ్బందిని జీఎస్టీ తగ్గించక ముందు, తగ్గించిన తర్వాత వివిధ వస్తువుల ధర వరలను అడిగి తెలుసుకున్నారు. వస్తువులు కొనుగోలు నిమిత్తం మాల్ కు వచ్చిన వినియోగదారులను జిఎస్టి తగ్గింపు పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ విలేకరులతో మాట్లాడితూ గతంలో ఏ ప్రభుత్వము అమలు చేయని విధంగా వస్తు సేవల పన్ను రేట్లను తగ్గించి సామాన్య పేద ప్రజలు పై ఆర్థిక భారాన్ని తగ్గింపు చేసిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఉన్న జిఎస్టి స్లాబులను కేవలం 5%, 18%కి పరిమితం చేసి ప్రజలకు ఆర్థిక వేసులుబాటు కల్పించారన్నారు. దీని ద్వారా సామాన్య పేద ప్రజలకు ఆర్థిక సామాజిక భద్రత పెరుగుతుందని ఆకాంక్షించారు. జీఎస్టీ సంస్కరణల అమలు వల్ల దేశంలో సామాన్య పేద ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ప్రభుత్వానికి మరింత ఆదాయం చేకూరే అవకాశం ఉందని ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బృందం అంచనా వేశారని ఇది సాకారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎంతో అవసరమైన వైద్య సేవలకు సంబంధించిన బీమా పాలసీలు పై పన్ను భారం తగ్గుతుందని వెల్లడించారు. దేశంలో వస్తు సేవల పన్ను విధానం లో చేపట్టిన సంస్కరణలు కొనసాగుతాయని వివరించారు. తొలుత కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మకు బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్,కంచుమర్తి నాగేశ్వరరావు, కోట రాంబాబు, రామగాని సత్యనారాయణ, చిట్యాల రాంబాబు, పాటే నాగేశ్వర రావు, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, గోక మహాలక్ష్మి, కసిరెడ్డి నాగ దుర్గ, సన్నిధి లక్ష్మి దుర్గ, కళ్యాణి, కర్రి విజయ ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, కొండపల్లి నగేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయినం బాలకృష్ణ, బీజేపీ జిల్లా నాయకులు గట్టిం మాణిక్యాల రావు,అడపా రమేష్,మారిశెట్టి నరసింహమూర్తి, తుమరాడ చిన్న,కంచెర్ల రాజా, పెంటపాడు మండల అధ్యక్షుడు ఇమ్మంది శ్రీనివాస్, రాజా బాలాజీ, రవి నారాయణ, ఆరాధ్యుల అంజి, పెంటపాడు మండలం,రూరల్ మండలం, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ధనలక్ష్మీ అలంకరణలో బలుసులమ్మ



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):** తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారు గురువారం ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరంగం అంజి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు సుమారు రూ 57 లక్షల రూపాయలతో అమ్మవారి ఆలయాన్ని విభిన్న ఆకృతులలో ఆకర్షణీయంగా అలంకరించారు. శుక్రవారం నిర్వహించే మహాలక్ష్మి సామూహిక కుంకుమ పూజలకు కమిటీ సభ్యులను సంప్రదించాలని తెలియజేశారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీలో రైతులకు కోడి పక్షులు పంపిణీ



**పోలవరం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పోలవరం మండలం ఎల్లండిపేట గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయం వెంకటరమణగూడెం ఎల్ఎన్డి పేట, ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న రైతులకు కోడి పక్షులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో ఎక్స్టెన్షన్ డైరెక్టర్ డాక్టర్ బి. గోవిందరాజులు, ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ కె. ఆనందరావు, కెవికె సీనియర్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ పి. విజయలక్ష్మి, సైంటిస్ట్ డాక్టర్ ఎ. దేవి వర ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఈ. రేఖ, శాస్త్రవేత్త డాక్టర్ పెదబాబు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ అర్చన ఈ కార్యక్రమంలో పాల్గొని పక్షులను పంపిణీ చేశారు. కోళ్ల పెంపకం యొక్క శాస్త్రీయ నిర్వహణ పేకాట ప్రాముఖ్యత మొదలైన వాటి గురించి డాక్టర్ కే.ఆనందరావు వివరించారు. పురు పక్షుల ప్రాముఖ్యత, వాటి రకాల గురించి శాస్త్రవేత్త డాక్టర్ ఏ. దేవీ వరప్రసాద్ రెడ్డి వివరించారు. పేదరిక నిర్మూలనకు పౌల్ట్రీ పక్షుల ప్రాముఖ్యత గురించి డాక్టర్ పి. విజయలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎస్ సంస్థ డైరెక్టర్ జి. అనిల్ కుమార్ మరియు ఎం పిల్లోమన్ మేరే, బత మొక్కయ్య, పెట్టి నాగేశ్వరరావు, ముడియం సింహాచలం, రాచ, అబుల్ రెడ్డి గంగరాజు, తామరాజు, పాల్గొన్నారు.

# త్రీయేక దేవర్చనాలయం ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ



**వి.ఆర్.పురం, సెప్టెంబర్25 (తెలుగురాష్ట్రం విలేఖరి):** వి.ఆర్.పురం బి.సి కాలనీలోని త్రీయేక దేవర్చనాలయ చర్చి నందు ఎనిమిదవ వార్షికోత్సవ సందర్భంగా దైవజనులు యేసురత్నం ఆధ్వర్యంలో గురువారం బి.సి కాలనీ త్రియేక దేవార్చనాలయం ఆవరణలో పేదకుటుంబాలకు దైవాజనులు యేసురత్నం, ఉంగుటూరి అలివేలు చేతుల మీదుగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా చర్చి పాస్టర్ మాట్లాడుతూ వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని చర్చి తరపున వారికి ఎంతో కొంత సహాయంగా చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దేవుడి కృప మాయందు ఉన్నంతవరకు ఎప్పుడు ప్రజలకు అండగా నిలుస్తామని, వృద్ధులు చేసేసహాయ కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆనందంగా ఉందని దేవునిప్రేమను బట్టి మునుముందు ప్రజలకు మరెన్నో సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి మండలం చింతలపూడి జనసేన పార్టీ ఆఫీస్ లో నియోజకవర్గ ఇంచార్జి మేక ఈశ్వరయ్య మీడియా సమావేశం




**ఏలూరు జిల్లా,సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):** మార్కెట్ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి భర్త మధుబాబుమీద మీడియా లో వచ్చిన ఆరోపణలు కండించిన ఈశ్వరయ్యజనసేన పార్టీ హై కమాండ్ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతలపూడి లో జనసేన కు కేటాయించింది దీనిని జీర్ణించుకోలేని తూము విజయ్ కుమార్ పదవి వ్యామోహం తో పార్టీ మీద అవక్కులు, చవక్కులు పేలి పార్టీని నష్ట పరుస్తున్నాడు 2024 సంవత్సరం నుండి తూము విజయకుమార్ జనసేన పార్టీ కి దూరంగా ఉంటున్నాడు ఆయన ఒంటెద్దు పోకడలతో ఒక్కడే ప్రచారం చేస్తూ తిరిగేవాడు ఈ మధ్య కాలం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆసించి, పదవి రాలేదు అని చీదరాల మధుబాబు పైన వ్యక్తి గత దూషనలకు దిగడం పైన మేము రాష్ట్ర పార్టీ కీ పిర్యాదు చేశాం పార్టీ హై కమండ్ నిర్ణయం వచ్చే లోపు ఆయనే స్వయంగా, జారుకుంటే మంచిది అని చెప్పి ఏలూరు లో బహుజన సేన లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా జాయిన్ అవ్వడం జరిగింది మేము దీనిని తీవ్రంగా కండిస్తున్నాం. బహుజన సేన లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా వున్నా తూము విజయ్ కుమార్ అసత్య ఆరోపణలు ఎలా చేస్తారు జనసేన పార్టీ మీద తూము విజయకుమార్ బురద జల్లడానికి ఎంత ప్రయత్నం చేసిన కుదరదు జనసేన పార్టీలో సభ్యత్వాలు మార్చ్ టూ మార్చ్ ఉంటాయి

# పోచవరంలో స్వస్త్ నారి స్వశక్త్ అభియాన్



**వి ఆర్ పురం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మారుమూల గిరిజన ప్రాంతమైన పోచవరం గ్రామంలో 'స్వస్త్ నారి సశక్త్ అభియాన్ కార్యక్రమం ను డాక్టర్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి 66 మంది రోగులకు పైగా వైద్యం అందించి, రోగులకు సంబంధిత ఉచిత మందులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నిరంజన్ కుమార్ మాట్లాడుతూ %-% స్త్రీల ఆరోగ్యం బాగుంటే ఆ కుటుంబం బలంగా ఉంటుంది. అందుకే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆరోగ్య శిబిరాలు జరుగుతున్నాయి అని వివరించారు. గర్భిణీ స్త్రీలకు ఎర్లీ రిజిస్ట్రేషన్, హిమోగ్లోబిన్ పరీక్షలు, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, డయాబెటీస్, హైపర్టెన్షన్, సికిల్ సెల్ అనీమియా, టిబి, కంటి పరీక్షలు, పిల్లలకు టీకాలు, రొటీన్ చెకప్లు, రక్తదానం కార్యక్రమం వంటి అనేక సేవలు అందించబడ్డాయి. పోషకాహారం, జీవనశైలి, ఆరోగ్య జాగ్రత్తలపై సలహాలు కూడా ఇవ్వబడ్డాయి అని అన్నారు..ఈ కార్యక్రమంలో సభ్యులకు ఆఫీసర్, హీవి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెంటపాడు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం కోరుతూ వినతి పత్రాలు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):**
పెంటపాడు ఎం.పీ.పీ దాసరి హేమావతిపై అవిశ్వాస తీర్మాణాన్ని కోరుతూ 14 మంది కూటమి ఎంపీటీసీ సభ్యులు గురువారం తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానోకు వినతి పత్రాన్ని అందించారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు ఎంపీడీవోలకు కూడా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నియోజక వర్గంలో నూతన రహదారుల నిర్మాణాలతోపాటు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతుల పురోగతికి కాలువల పునరుద్ధీకరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పుల్లా బాబి, పేరేంటి మైలవరపు పెద్దబాబు, కసిరెడ్డి మధులత, నంద్యాల వెంకన్నబాబు, బొజ్జల తాతారావు, కట్టుబోయిన వెంకటలక్ష్మి, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, డి. సత్యనారాయణ, కొనత వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో స్వచ్ఛతాహి కార్యక్రమం


**పోలవరం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):**



పోలవరంలో ఎంపీడీవో మణికుమారి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలోని పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ప్రజలు తమ గ్రామాలలో పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి దగ్గర డ్రమ్ముల్లో, బకెట్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతాహి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీవో మణికుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ సెక్రెటరీ కొండలరావు, సర్పంచ్ పొడుం పుష్ప, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది, పంచాయతీ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

## కూష్మాండదేవి అలంకరణలో బాలా త్రిపుర సుందరి

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):**
మండలంలోని వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారిని కుష్మాండాదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ కూష్మాండా దేవి మనిషి పుర్రెకి అధిష్టాన దేవత అని, మన ఆలోచనలు మన తెలివితేటలు, మన జ్ఞానం మనల్ని నడిపించే సర్వం తానై వ్యవహరిస్తుందని చెప్పారు. ఈ అమ్మవారిని అర్చించడం ద్వారా మనిషి జీవన విధానంలో గొప్ప మార్పు లభిస్తుందని తెలిపారు. నవరాత్రుల్లో అమ్మవారికి ఇష్టమైన రోజు శుక్రవారం అని,ఈ సందర్భంగా అమ్మవారిని స్కందమాతగా అలంకరించి శాస్త్ర ప్రకారం విశేష అర్చనలు నిర్వహిస్తామని వివరించారు.



## డీఎస్సీ అభ్యర్థుల నియామక పత్రాలు పంపిణీలో భాగస్వాములైన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గురువారం చేపట్టిన డీఎస్సీ అభ్యర్థుల నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాల్గొని అభ్యర్థులకు నియామక పత్రాలను పంపిణీ చేశారుఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి శ్రీకారం చుట్టి స్వల్ప కాలంలోనే నియామక పత్రాలు ఇచ్చిన ఘనత తమ కూటమి ప్రభుత్వం కు దక్కుతుందన్నారుఅన్న మాట నిలబెట్టుకొని నిరుద్యోగ యువతను ఆదుకున్న ఘనత నారా చంద్రబాబు లోకేష్ లకే దక్కుతుందని అభివర్ణించారు

## తునికాకు సేకరించిన డబ్బులు చెల్లించాలి -సిపిఎం డిమాండ్




**చింతూరు, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):**
గిరిజన ప్రజానీకం రెండవ పండుగ భావించే తునికాకు సేకరించి దాదాపు ఒక సంవత్సరం అవుతున్న కూడా డబ్బులు చెల్లించుకోవడం చాలా దుర్మార్గం అని సిపిఎం మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రజానీకం రెండో పంటగా భావించే తునికాకు సేకరించి దాదాపు ఒక సంవత్సరం అవుతున్న కూడా డబ్బులు చెల్లించక పోవడం చాలా దుర్మార్గమని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గిరిజన రైతులు వ్యవసాయం సీజన్లో తునికాకు డబ్బులు ఇవ్వకపోవడం వలన చాలా అవస్థలు పడుతున్నారు. మందు కట్టలు తీసుకోవాలన్న కూడా డబ్బులు లేక గిలిగిలా గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అలానే 2012 సంవత్సరం నుండి తునికాకు సేకరించిన బోనస్ డబ్బులు కూడా చెల్లించుకోవడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తునికాకు సేకరించిన బోనస్ చెల్లించకపోతే గిరిజన రైతులందరిని కూడా కదిలిచ్చి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్, మల్లం సుబ్బమ్మ, పోడియం లక్ష్మణ్, ముట్టం రాజయ్య, ఎంపిటిసి వేక రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి మూర్రం రంగమ్మ, మడకం చిన్నయ్య, కారం సుబ్బారావు, కారం నాగేష్, చింత రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపూడి గ్రామంలో స్వచ్ఛత హి సేవ



**పి. గన్నవరం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):**
బెల్లంపూడి గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం సర్పంచ్ బండి మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఏక్ దిన్, ఏక్ ఘంట,ఏక్ సాత్ (ఒక రోజు, ఒక గంట, ఒకేసారి) నినాదంతో పంచాయితీ, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి శ్రమదానం నిర్వహించారు. పంచాయతీ ఎదురుగా చెరువు ప్రక్కన ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసి, ఆ ప్రాంతంలో సర్పంచ్ బండి మహాలక్ష్మి, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పంచాయతీ, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలతో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 17 తేదీన నుండి అక్టోబర్ 2 తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛోత్సవ్ నేపద్యంతో బెల్లంపూడి గ్రామంలోని విస్తృతంగా స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని , పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య భద్రత కొరకు సఫాయి మిత్ర సురక్ష శిబిర్ ను,ప్రజలకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వాడకం మానివేయాలని, మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా, ,మన దేశాన్ని స్వచ్ఛ భారత్ గా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బండి రమేష్, పంచాయితీ సెక్రటరీ కె.భగవాన్ , వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం. ఇబ్రహీం, డిజిటల్ అసిస్టెంట్ పి.సూర్య శ్రీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ డి.మణికంఠ, ఏ.ఎన్.ఎం పి. శాంతి, సి. హెచ్. వో చిర్ర కాంతిర్మయి, ఆశా వర్కర్లు, పంచాయితీ మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముక్కంటి సన్నిధిలో నారా బ్రాహ్మణి.. స్వాగతం పలికిన టిడిపి నాయకులు..



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి)**
రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి, ఆయన కుమారుడు దేవాన్ష్ గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. తిరుమల పర్యటనకు విచ్చేసిన ఆమె శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా దేవస్థానం అధికారులు, టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బొజ్జల బృందమ్మ, రిషిత, పార్టీ నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈఓ మోహన్ వారికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించారు. దర్శనం తర్వాత వేద పండితులు ఆశీర్వదించారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు...

## లంకాలపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు



**టీ. నర్సాపురం, సెప్టెంబర్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి)**
మర్రిగూడెం పంచాయతీ లంకాల పల్లి గ్రామంలో సమరసతసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కన్వీనర్ తిప్పపట్ల రామకృష్ణ, మాస్టారు చింతలపూడి ఖండ కన్వీనర్ మరీదు వెంకట నాగేశ్వరరావు, ఘంటసాల గణపతి మాస్టారు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో కోయ కులానికి చెందిన పలు కుటుంబాలు పాల్గొన్నారు. జెట్టి తులసి, కనితి ముత్తమ్మ, ధారబోయిన భారతి, కనితిచుక్కమ్మ, పుట్టారాజమ్మ, పుట్ట లక్ష్మి, ధారబోయిన సింగారమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో కోయ కులానికి చెందిన ఎస్-ఎస్ఎఫ్ దేవాలయ అర్చక స్వామి కణితి కృష్ణంరాజు, అతని భార్య గ్రామంలోని కోయ గృహాలకు వెళ్లి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూ వారి గోత్రనామాలతో అర్చనలు చేస్తూ వారికి మన స్వధర్మం యొక్క విశిష్టతను తెలియజేయడం పట్ల జిల్లా సహాకన్వీనర్ తిప్పా పట్ల రామకృష్ణ అభినందనలు తెలిపారు. ఈరోజు వారికి ఎస్ఎస్ఎఫ్ శ్రీరామాలయంలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజ నిర్వహించి పసుపు, కుంకుమలను అందజేయటం ఆనందించదగ్గ విషయం అన్నారు.

## ఎస్. యానాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్...

### స్త్రీలు ఆరోగ్యంమే-కుటుంబ ఆరోగ్యం...

**అమలాపురం, సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఎస్. యానాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సర్పంచ్ జోగి రాజేశ్వరి రాజా గారు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యదేశం స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యం ఉంటుంది అని మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు 17. 09. 2025 నుండి 02.10. 2025 వరకు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమం జరగాలి అని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళలకు బిపి, షుగర్ రక్తపరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు జరుపుతారు.గర్భిణి మరియు బాలింత మహిళలు పౌష్టికాహారము మీద అవగాహన కల్పించడం క్షయ వ్యాధి లక్షణాలు దానికి తగిన చికిత్స మీద అవగాహన ఏబి హెచ్ఎ ఐడి/ పిఎంజెఏవై/పిఎంవివివై కార్డుల నమోదు వంటి అంశాల మీద అవగాహన ఇవ్వడం జరిగింది. ఎస్. యానాం వైద్యాదికారి డాక్టర్ బి. లోవ సుధ, డాక్టర్ ఢిల్లీ ప్రసాద్ స్థానికులకు వైద్య పరీక్షలు చేసి



అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా అంగన్వాడీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహారం స్టాల్స్ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపెద్దలు పలు చూచనాలు సలహాలు ఇవ్వడం జరిగింది. పొగాకు వల్ల కలిగే నష్టాలు తెలియజేసే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ పట్టా అప్పారావు మాజీ సర్పంచ్ లంకే భీమరాజు, సీనియర్ టిడిపి నాయకులు అయితాబత్తుల రాజశేఖర్, పినిశెట్టి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ ఉలిశెట్టి దొరబాబు,నీటి సంఘం అధ్యక్షులు దంగేటి చిట్టిబాబు, మన్నె వెంకటేశ్వరరావు,అయితాబత్తుల అజయ్ సింగ్, పళచోళ్ళ రంగారావు దేవి సత్య సాయి బాబా, పినిశెట్టి బుజ్జి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బి. లోవసుధ, డాక్టర్ ఢిల్లీ ప్రసాద్, సూపర్వైజర్, పి హెచ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎమ్ఎల్ హెచ్ పి,ఆశ వర్కర్స్ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 10 వేల సీట్ల పెంపు

**మౌలిక సదుపాయాలకు రూ.15వేల కోట్లు**
**నౌకాయాన రంగానికి రూ.69వేల కోట్ల ప్యాకేజీ**
**రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్**
**ఒక్కొక్కరికి గరిష్ఠంగా అందేది రూ.17,951**
**కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు**



క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడిస్తున్న అశ్వినీ వైష్ణవ్

ఢిల్లీ: దేశంలోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 10 వేల సీట్లు పెంచాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనివల్ల వైద్యవిద్య సామర్థ్యం పెరిగి ఎక్కువ మంది స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వస్తారని, అన్ని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఆ మేరకు కొత్త విభాగాలు ప్రవేశపెట్టడానికి వీలవుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తదనుగుణమైన మౌలిక వసతుల కల్పనకు రూ.15,034 కోట్లు ఖర్చు చేయనుంది. దేశీయంగా నౌకా నిర్మాణంలో ఊపు తెచ్చేందుకు రూ.69,725 కోట్ల భారీ ప్రోత్సాహకాలు ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం క్యాబినెట్ సమావేశమైంది. రూ.94,916 కోట్ల విలువైన అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. దసరా, దీపావళి పండగల సందర్భంగా రైల్వే ఉద్యోగులకు ఉత్పాదకతతో ముడిపడిన బోనస్ (పీఎల్‌బీ) కింద 78 రోజుల వేతనాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. దేశంలోని అన్ని జాతీయ ప్రాధాన్య విద్యాసంస్థలు, యూనివర్సిటీల్లో పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ)ని ప్రోత్సహించడానికి రూ.2,277 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో రూ.2,192 కోట్లతో రైల్వే జంటమార్గాలు, రూ.3,822 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మించాలని నిర్ణయించింది.

### ఒక్కో వైద్య విద్య సీటుకు రూ.1.50 కోట్ల ఖర్చు

వైద్యసేవల విస్తరణలో భాగంగా 2028-29 నాటికి దేశంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 5వేల పీజీ, 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచుతారు. ఒక్కో సీటు మౌలిక వసతుల కల్పనకు ఇదివరకు రూ.1.20 కోట్లు ఖర్చు చేయగా, ఈసారి దాన్ని రూ.1.50 కోట్లకు పెంచుతున్నారు.

### నౌకా నిర్మాణ రంగానికి భారీ ప్రోత్సాహకం

దేశంలో నౌకానిర్మాణం, నౌకాయాన రంగాలను ప్రోత్సహించడానికి ప్రకటించిన ప్యాకేజీని నాలుగు భాగాలుగా విభజించి ప్రోత్సాహకాలు అందిస్తారు. తొలి భాగమైన 'నౌకా నిర్మాణ ఆర్థిక సహాయ పథకం' కోసం రూ.24,736 కోట్లు కేటాయించారు. ఇది 2036 మార్చి 31వరకు అమల్లో ఉంటుంది. దేశంలో తయారయ్యే రూ.100 కోట్ల లోపు విలువైన నౌకలకు 15%, అంతకు మించిన నౌకలకు 20%, గ్రీన్/హైబ్రిడ్ నౌకలకు 25% ఆర్థిక ప్రోత్సాహకం దీనికింద అందిస్తారు. వీటికి ఉపయోగించే పరికరాల్లో కనీసం 30 శాతాన్ని దేశీయంగానే సమీకరించాలన్న షరతు విధించారు. నౌకాయాన అభివృద్ధి నిధికి రూ.25వేల కోట్లు కేటాయించారు. దీనిద్వారా దీర్ఘకాల రుణాలు అందిస్తారు. దేశీయంగా ఏటా 45 లక్షల టన్నుల మేర నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని విస్తరించేందుకు రూ.19,989 కోట్లతో ఒక పథకం అమలుచేయనున్నారు. దీనివల్ల ఏటా 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని, నౌకాయాన రంగంలోకి రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించవచ్చని ప్రభుత్వం పేర్కొంది.

### 10.91 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు లబ్ధి

2024-25లో రికార్డుస్థాయి సరకు రవాణా చేసినందుకు 10,91,146 మంది రైల్వే ఉద్యోగులకు కలిపి రూ.1,865.68 కోట్లు బోనస్‌గా అందిస్తారు. పీఎల్‌బీ నెలవారీ లెక్కపై పరిమితి కారణంగా గరిష్ఠంగా ఒక్కొక్కరికి రూ.17,951 లభిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ డీ సంస్థలు, జాతీయ ప్రయోగశాలలు, జాతీయ ప్రాధాన్య విద్యాసంస్థలు, ఉత్కృష్ట సంస్థలు (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్), యూనివర్సిటీల్లో సామర్థ్యాల పెంపు, మానవ వనరుల అభివృద్ధి కోసం 'శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి' (సీఎస్‌ఐఆర్) ద్వారా రూ.2,277 కోట్లు ఖర్చు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనివల్ల యువత విస్తృతంగా పరిశోధనలు కొనసాగించడానికి వీలవుతుంది.

### ఎన్నికల వేళ.. బిహార్‌పై వరాల జల్లు

అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఆ రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ.2,192 కోట్లతో జంట రైలుమార్గ పనులకు పచ్చజెండా చూపింది. రూ.3,822 కోట్లతో 78.9 కి.మీ. మేర నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనను ఆమోదించింది.

## తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా..?



అమెరికా : భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు ఆధునిక వెర్షన్ మార్క్-2. వాస్తవానికి ఫైటర్ జెట్‌కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ-414 రకం ఇంజిన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయభేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్‌కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్-2000 ఫైటర్‌జెట్లను 200 తేజస్‌లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్‌తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్‌బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ స్పందించలేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై ట్రంప్ సర్కారు 25శాతం అదనపు టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్-1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్‌పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.

# ఐరాసలో నాకు అవమానం

## దర్యాప్తు చేయాలని సీక్రెట్ సర్వీస్‌కు ట్రంప్ ఆదేశం



అమెరికా : ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ సీరియస్‌గా స్పందించారు. సీక్రెట్ సర్వీస్ దానిపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈవిషయాన్ని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.
"ఐరాసలో నిన్న నాకు అవమానం జరిగింది. ఒక్కసారి, రెండుసార్లు కాదు.. ఏకంగా మూడు దురదృష్టకర ఘటనలు జరిగాయి. తొలుత పైకి వెళుతున్న ఎస్కలేటర్ ఆగిపోయింది. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు. అది దాదాపు 15 నిమిషాలు ఆగిపోయింది. కానీ, నా ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి" అని పేర్కొన్నారు. ఇక ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉందని ఎద్దేవా చేశారు. తాను మాట్లాడిన తర్వాత భార్య మెలానియా వైపు చూడగా.. ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని పేర్కొన్నారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఈ మూడూ ఉద్దేశపూర్వకంగా చేసినవే అని పేర్కొన్నారు. ఈ లోపాలపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస సెక్రటరీ జనరల్‌కు లేఖ రాస్తానని చెప్పారు. దీనిలో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలన్నారు.

అయితే దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడి బృందంలోని ఓ వీడియో గ్రాఫర్ ట్రంప్-మెలానియాను ఎదుటి నుంచి చిత్రీకరిస్తూ ఎస్కలేటర్ సేఫ్టీ వ్యవస్థను పొరబాటున నొక్కి ఉండొచ్చని తమ దర్యాప్తులో భావిస్తున్నామన్నారు.

భార్య మెలానియాతో కలిసి సర్వప్రతినిధి సభకు వచ్చిన ఆయన.. సమావేశ ప్రాంగణానికి చేరుకునేందుకు ఎస్కలేటర్ ఎక్కారు. వారిద్దరూ అలా అడుగుపెట్టారో, లేదో ఆ యంత్రం హఠాత్తుగా ఆగిపోయింది. వారు కాస్త తూలినట్లయ్యారు. దీంతో ఒక్క క్షణం అంతా బిత్తరబోయారు. మెలానియా కాస్త చొరవగా మెట్లెక్కి వెళ్లారు. ఆమె వెంటే ట్రంప్ అడుగులు వేశారు. ఈ విషయాలను సమావేశంలో ఆయన ప్రస్తావించారు. "..ఈ రోజు రెండు విషయాలు ప్రతికూలంగా జరిగాయి. ఒకటి చెత్త ఎస్కలేటర్.. రెండోది పనిచేయని టెలిప్రాంప్టర్. థాంక్యూ వెరీమచ్" అంటూ వ్యంగ్యంగా ప్రసంగాన్ని ప్రారంభించారు. "టెలిప్రాంప్టర్ లేకుండా ప్రసంగించడానికి నాకేమీ ఇబ్బందిలేదు. ఎందుకంటే దీనివల్ల హృదయం లోతుల నుంచి మాట్లాడవచ్చు. ఈ ప్రాంప్టర్‌ని ఆపరేట్ చేస్తున్నవారు పెద్ద సమస్యలో పడ్డారని మాత్రం చెప్పగలను. ఇక ఎస్కలేటర్ మొరాయించింది. నా భార్య మెలానియా లావుగా ఉన్నట్లయితే పడిపోయేదే. ఆమె, నేను చక్కని సౌష్టవంతో ఉన్నాం కాబట్టి నిలబడ్డాం" అని ఆయన చెప్పిన తీరుకు నవ్వులు విరబూశాయి.

### తల్లిదండ్రులను పట్టించుకోకపోతే..


## పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు: సుప్రీం కోర్టు



ఢిల్లీ : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది.

గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

## హెచ్-1బీ ఫీజు పెంపుపై న్యాయపోరాటానికి రంగం సిద్ధం..?




**అమెరికా : హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకొన్న నిర్ణయంపై న్యాయపోరాటం చేసే అంశాన్ని ఆ దేశ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పరిశీలిస్తోంది. ఈవిషయాన్ని బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది. ఈ పోరాటానికి ఎన్ని కంపెనీలు మద్దతు ఇస్తాయనే దానిపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో సభ్యత్వం ఉన్న కంపెనీలతో టెలిఫోన్, వర్చువల్ మీటింగ్‌ల్లో చర్చిస్తోంది. హెచ్-1బీ వీసాలను అధికంగా వినియోగించే టెక్ కంపెనీలు ట్రంప్ నిర్ణయంతో ఇబ్బందిపడుతున్న విషయాన్ని ఇది సూచిస్తోంది.**

2020లో నాన్ ఇమిగ్రెంట్ వీసాల జారీని నిలిపివేయాలన్న నిర్ణయాన్ని కూడా యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టులో సవాల్ చేసింది. అంతేకాదు.. నాడు విజయం కూడా సాధించింది. తాజాగా ఛాంబర్ ప్రతినిధి మాట్ లెటోర్నో మాట్లాడుతూ "మా సభ్యుల ఆందోళనలు నిరంతరం మా వద్దకు చేరుతున్నాయి. ఈవిషయాన్ని అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకువెళతాం. ప్రస్తుతం హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు వల్లే.. ప్రస్తుత వీసాదారులపైనా ఆయన ప్రకటన చేయవచ్చనే ఆందోళనలు నెలకొన్నాయి. అయితే ట్రంప్ కార్యవర్గం కొన్నింటిపై స్పష్టతలు ఇచ్చినందుకు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

హెచ్-1బీ వీసాల ఫీజుల పెంపుపై ట్రంప్ చేసిన ప్రకటనకు ఉన్న చట్టబద్ధత ప్రశ్నార్థకంగా మారింది. ఫెడరల్ ఇమిగ్రేషన్ చట్టం యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ ఫీజు వసూలుచేసేందుకు అనుమతించింది. అది కూడా దాని ఖర్చులకు సరిపోయేంత మాత్రమే. గతంలో ఉన్న ఫీజు విధానాన్ని కాంగ్రెస్ ఆమోదించింది. అవసరమైనప్పుడు దానిని సవరిస్తోంది. దీన్నిబట్టి హెచ్-1బీ వీసాలపై స్వతంత్రంగా సర్‌ఛార్జి విధించే అధికారం ట్రంప్‌నకు లేదని తెలుస్తోంది.

అయితే దీనిపై ట్రంప్ వాదన భిన్నంగా ఉంది. అమెరికా ప్రయోజనాలకు ప్రమాదకరం అని భావించిన విదేశీ వ్యక్తులను నిలువరించే అధికారం తనకు ఉందని చెబుతున్నారు. గతంలో కొన్ని ముస్లిం దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించినప్పుడు కూడా ఈ అధికారాన్నే ఆయన వాడుకొన్నట్లు ఆ దేశ సుప్రీంకోర్టులో వాదించారు. నాడు న్యాయస్థానం దానిని సమర్థించింది. అయితే హెచ్-1బీ కేసులో జాతీయ భద్రత కంటే ఆర్థిక ప్రయోజనాలే కనపడుతుండటంతో కోర్టులో అది ఏమేరకు నిలుస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

## రూ.62వేల కోట్లతో 97 తేజస్ ఫైటర్‌జెట్లు.. HALతో రక్షణశాఖ ఒప్పందం

**వాయుసేనలో కీలక సేవలందించిన మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలకనున్న రక్షణ శాఖ.. వీటి స్థానంలో తేజస్ జెట్లను ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రూ.62,370 కోట్లతో 97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (%నాఋా%)తో రక్షణశాఖ ఒప్పందం చేసుకొంది. ఇందుకోసం ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నెలలోనే ఈ ఒప్పందం పూర్తయ్యింది.**



మిగ్-21 యుద్ధవిమానాల స్థానంలో ఈ సింగిల్ ఇంజిన్ ఎంకే-1ఏ తేజస్ జెట్‌లను ప్రవేశపెడుతున్నారు. తాజాగా సమీకరిస్తున్న 97 విమానాల్లో.. 68 యుద్ధవిమానాలు, 29 ట్విన్ సీటర్స్ ఉండనున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. ఈ అత్యాధునిక ఫైటర్ జెట్లలో ఉత్తమ్ AESA రాడార్, స్వయం రక్షా కవచ్ వ్యవస్థలతోపాటు కంట్రోల్ యాక్యుయేటర్‌లు ఉంటాయి. వీటిలో 64శాతానికి పైగా దేశీయ కంటెంట్, 67 దేశీయ ఉత్పత్తులు ఉండనున్నాయని రక్షణశాఖ పేర్కొంది. 2027-28 నుంచి వీటి సేకరణ ప్రారంభమవుతుందని, తద్వారా వాయుసేన సామర్థ్యాలు పెరగడంతోపాటు ఆత్మనిర్భర భారత్, భారత రక్షణ సంసిద్ధతలను మరింత పెంపొందిస్తుందని రక్షణశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టు వచ్చే ఆరేళ్లలో ఏడాదికి 11,750 ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపాయి. అయితే, హెచ్ఏఎల్‌తో ఇది రెండో ఒప్పందం కాగా.. రూ.48వేల కోట్లతో 83 తేజస్ యుద్ధవిమానాల సమీకరణకు రక్షణ శాఖ 2021 ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

# పరువు తీయాలని చూస్తే.. పప్పులు ఉడకలేదు..

## సూర్యకుమార్ మ్యాటర్‌లో అసలు నిజం ఇదే

ఆసియా కప్ 2025 లో భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు ట్రాస్ సమయంలో జరిగిన ఒక సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో, టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ జేకర్ అలీ, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తో షేక్ హ్యాండ్ ఇవ్వకుండానే ప్రెజెంటర్ రవిశాస్త్రి వద్దకు వెళ్ళినట్లుగా కనిపించింది. దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరగగా, ఈ వైరల్ వీడియో వెనుక ఉన్న అసలు నిజం ఇప్పుడు బయటపడింది.



### పదే పదే సూర్యకుమార్ పై వివాదాలు.. కారణాలు

ఈ వీడియో పెద్ద చర్చకు దారితీసింది, ఎందుకంటే ఇది కేవలం ఒక్క సంఘటన కాదు. గ్రూప్ స్టేజ్‌లో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ ఇవ్వలేదని, టాస్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ పాక్ ఆటగాడు సల్మాన్ అలీ ఆగా తో షేక్ హ్యాండ్ ఇవ్వలేదని ఆరోపణలు వచ్చాయి. దీనిని పాకిస్తాన్ తమకు జరిగిన అవమానంగా భావించింది. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మ్యాచ్ రెఫరీకి అధికారిక ఫిర్యాదు కూడా చేసింది. అయితే, దీనిపై సూర్యకుమార్ యాదవ్ స్పందిస్తూ, "కొన్ని విషయాలు క్రీడా స్ఫూర్తికి మించినవి" అని స్పష్టం చేశాడు. ఈ నేపథ్యంతో బంగ్లాదేశ్ కెప్టెన్ షేక్ హ్యాండ్ ఇవ్వలేదనే వార్త మరింత త్వరగా వ్యాపించింది.

### వైరల్ వీడియో వెనుక అసలు నిజం ఏమిటి?

సోషల్ మీడియాలో వ్యాపించిన ఈ ఫేక్ వీడియో వెనుక ఉన్న నిజం ఇప్పుడు బయటపడింది. వాస్తవానికి సూర్యకుమార్ యాదవ్, జేకర్ అలీ ఇద్దరూ షేక్ హ్యాండ్ చేసుకున్నారు. మరొక వీడియోలో టాస్ గెలిచిన తర్వాత జేకర్ అలీ తన నిర్ణయాన్ని చెప్పి వెళ్తుండగా, సూర్యకుమార్ యాదవ్ రవిశాస్త్రి వద్దకు వస్తుండగా వారిద్దరూ ఒకరినొకరు చూసి నవ్వుకుంటూ షేక్ హ్యాండ్ చేసుకున్నారు. టాస్ జరిగిన తర్వాత కొంత సమయం తీసుకుని వారు కలుసుకున్నట్లు ఆ వీడియోలో స్పష్టంగా కనిపించింది.

దీన్ని బట్టి చూస్తే, మొదటి వీడియోను ఎవరైనా కావాలనే తప్పుడు వాదనలతో వైరల్ చేసి ఉండవచ్చు. సూర్యకుమార్ యాదవ్‌పై ఇలాంటి తప్పుడు ప్రచారాలు జరగడం ఇది మొదటిసారి కాదు. ఇది ఆటగాళ్ల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమే కాకుండా, క్రీడా స్ఫూర్తిని కూడా దెబ్బతీస్తుంది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ రెగ్యులర్ కెప్టెన్ లిటన్ దాస్ గాయం కారణంగా ఆడలేకపోయాడు. అతని స్థానంలో జేకర్ అలీ జట్టు పగ్గాలు చేపట్టాడు. జేకర్ అలీ ట్రాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు.

### భారత్ తదుపరి మ్యాచ్ ఎప్పుడు?

ఆసియా కప్ 2025లో టీమిండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 26న శ్రీలంకతో ఉంది. అయితే, ఈ మ్యాచ్ కేవలం లాంఛనమే, ఎందుకంటే శ్రీలంక ఇప్పటికే టోర్నమెంట్ నుండి అధికారికంగా నిష్క్రమించింది. టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. భారత్‌తో పాటు, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగే మ్యాచ్ విజేత రెండో ఫైనలిస్ట్‌గా నిలుస్తుంది. ప్రస్తుతం పాకిస్తాన్, బంగ్లాదేశ్ రెండూ 2-2 పాయింట్లతో ఉన్నాయి.

# రెచ్చగొట్టేలా ప్రవర్తన..

## ఆ ఇద్దరిపై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు



ఆసియా కప్ సూపర్ -4 మ్యాచులో రెచ్చగొట్టేలా హావభావాలు ప్రదర్శించిన పాకిస్థాన్ ఆటగాళ్లపై ఇప్పటికే తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. తాజాగా వారిద్దరిపై భారత క్రికెట్ బోర్డు చర్యలకు ఉపక్రమించింది. ఈవిషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ-మెయిల్ రూపంలో ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. పాక్ ప్లేయర్లు హారిస్ రవూఫ్, ఫర్హాన్ నుంచి లిఖితపూర్వక వివరణ కోరే అవకాశం ఉంది. వారు ఇవ్వనిపక్షంలో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఎదుట వాదనలు వినిపించాల్సిన అవసరం ఉంది.


### ఇదీ జరిగింది..

భారత్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ ఫర్హాన్ హాఫ్ సెంచరీ చేసిన తర్వాత 'గన్'షాట్ చూపిస్తూ హావభావాలు ప్రదర్శించాడు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి చేష్టలకు పాల్పడటం విమర్శలకు దారితీసింది. తన సెలబ్రేషన్స్‌ను ఫర్హాన్ సమర్థించుకొనేందుకు ప్రయత్నించాడు. 'అప్పటికప్పుడు అలా సంబరాలు చేసుకున్నా. బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోను" అని వ్యాఖ్యానించాడు. ఇక హారిస్ రవూఫ్ అయితే ఏకంగా 'జెట్ ఫ్లైట్'లు కూలినట్లు 6-0 అని సైగలు చూపించాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్ విమానాలను తమ సైన్యం కూల్చేసిందని పాక్ ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. దానిని గుర్తు చేసేలా హారిస్ 'చేష్టలు' ఉన్నాయనేది ప్రధాన విమర్శ. ఇక భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో వాగ్వాదానికీ దిగాడు. పీసీబీ చీఫ్ మోసిన్ నక్వీ తన సోషల్ మీడియా ఖాతాలో క్రిస్టియానో రొనాల్డో చేసిన 'ఫ్లైట్' హావభావాలను పోస్టు చేశాడు. రొనాల్డో వేరే అర్థం వచ్చేలా చేశాడని.. మీరు మాత్రం భారత్‌పై ఆక్రోశం వెళ్లగక్కారని క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సూర్యపై పీసీబీ కంప్లైంట్

ఇప్పటికే రిఫరీ విషయంలో అవమానాలు ఎదుర్కొన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్‌పై అక్కసును మాత్రం వదలట్లేదు. టీమ్ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్‌పై (%బాబతీఝబబఝతీ ఘఝజ%) ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. అదేంటో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే.. గ్రూప్ స్టేజ్‌లో పాక్‌పై భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ గెలుపును పహల్గాం ఉగ్రదాడి బాధితులు, భారత సైన్యానికి అంకితం ఇస్తున్నట్లు సూర్య వెల్లడించాడు. ఇప్పుడు అదే పాక్ కడుపు మంటకు కారణమైంది. సూర్య వ్యాఖ్యలు రాజకీయపరంగా ఉన్నాయంటూ ఐసీసీ దృష్టికి పీసీబీ తీసుకెళ్లింది.

# రోహిత్ ఏకంగా 10కిలోలు తగ్గాడు..






**టీమ్ ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా పర్యటనలో తన మెగా వన్డే రీఎంట్రీకి ముందే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇన్నాళ్లూ విమర్శలు ఎదుర్కొన్న రోహిత్, ఏకంగా 10 కిలోల బరువు తగ్గించుకుని అద్భుతమైన ఫిట్‌నెస్‌తో దర్శనమిచ్చాడు. అతని కొత్త లుక్‌ను మాజీ భారత బ్యాటింగ్ కోచ్, స్నేహితుడు అభిషేక్ నాయర్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.**

టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే నెలలో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనతో తిరిగి వన్డే క్రికెట్‌లోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతున్నాడు. ఈ కమ్ బ్యాక్ ముందే, రోహిత్ శర్మ తన అభిమానులను ఆశ్చర్యపరిచే విధంగా 10 కిలోల బరువు తగ్గించుకుని సరికొత్త లుక్‌లో దర్శనమిచ్చాడు. ఈ అద్భుతమైన మార్పును అతని సన్నిహితుడు, మాజీ భారత బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్ సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో రోహిత్ కమ్ బ్యాక్

రోహిత్ శర్మ చివరిసారిగా ఈ సంవత్సరం ప్రారంభంలో దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్ తరపున ఆడాడు. ఆ తర్వాత విశ్రాంతి తీసుకున్న అతను, వచ్చే నెల అక్టోబర్ 19న ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టనున్నాడు. ఈ సిరీస్ కోసం అతను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు.

### ఇండియా A జట్టులో చోటు కోసమేనా ?

ఈ సంవత్సరం మే నెలలో జరిగిన ఐపీఎల్ 2025 సీజన్‌లో చివరిసారిగా మైదానంలో కనిపించిన 37 ఏళ్ల రోహిత్, మొదటగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో ఆస్ట్రేలియా Aతో జరిగే మూడు 50 ఓవర్ల మ్యాచ్‌లలో ఇండియా A తరపున ఆడతాడని వార్తలు వచ్చాయి. కోహ్లీతో కలిసి ఈ మ్యాచ్‌లలో పాల్గొని ఆస్ట్రేలియాతో జరిగే ప్రధాన వన్డే సిరీస్‌కు సన్నద్ధమవుతాడని అంతా భావించారు. అయితే, ఆశ్చర్యకరంగా, వీరిద్దరూ ఇండియా A జట్టులో చోటు దక్కించుకోలేదు.

### రిటైర్మెంట్ పుకార్లు.. ఫిట్‌నెస్ టెస్టులు

ఈ పరిణామం కొన్ని వారాల ముందు రోహిత్, కోహ్లీ ఇద్దరూ ఆస్ట్రేలియా పర్యటనతో తమ అంతర్జాతీయ కెరీర్‌ను ముగిస్తారనే ఊహాగానాలు వచ్చాయి. గత ఏడాది జూన్‌లో బార్బడోస్‌లో భారత్ టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను గెలిచిన తర్వాత రోహిత్, కోహ్లీ టీ20ల నుండి రిటైర్ అయ్యారు. ఆ తర్వాత ఐదు రోజుల్లోనే టెస్ట్ క్రికెట్ నుండి కూడా రిటైర్ అయ్యారు. 2027 ప్రపంచ కప్ వరకు తమ కెరీర్‌ను కొనసాగించాలనుకుంటే, వన్డే క్రికెట్‌లో ఎంపికకు సంబంధించి తమను తాము నిలబెట్టుకోవడానికి దేశవాళీ క్రికెట్ ఆడాలని సెలక్టర్లు ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని ఒక మీడియా నివేదిక సూచించింది. ఈ రిటైర్మెంట్ పుకార్లపై ఇద్దరూ ఆటగాళ్ళు ఇప్పటివరకు స్పందించకపోయినా రోహిత్, కోహ్లీ తమ తప్పనిసరి ప్రీ-సీజన్ ఫిట్‌నెస్ టెస్టులను పూర్తి చేశారు. రోహిత్ తన పరీక్షల కోసం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వెళ్ళాడు. అక్కడ అతను ఆస్ట్రేలియా వన్డే సిరీస్ కోసం అదనంగా ట్రైనింగ్ కూడా తీసుకున్నాడు. మరోవైపు, కోహ్లీ ఐపీఎల్ 2025 సీజన్ ముగిసినప్పటి నుండి లండన్‌లో తన స్థావరాన్ని మార్చినందున, అక్కడే తన ఫిట్‌నెస్ టెస్ట్ ను పూర్తి చేసుకున్నాడు. ఈ పరిణామాలు రోహిత్, కోహ్లీల కెరీర్‌లో ఒక కొత్త దశను సూచిస్తున్నాయి.

# రోహిత్, కోహ్లీ ఎక్కడ? ఆస్ట్రేలియా టూర్ ముందు ఇండియా 'ఏ' జట్టులో కనిపించని బిగ్ స్టార్స్

**క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా A, ఆస్ట్రేలియా A వన్డే సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుకున్నట్లుగానే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.**



ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా A తరపున ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జరగబోయే వన్డే సిరీస్‌కు టీమ్ ఇండియాలో అభిషేక్ శర్మకు చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ A సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది.

ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఇండియా A తరపున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది.

### మొదటి వన్డేకు ఇండియా A స్క్వాడ్

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్.

### రెండో, మూడో వన్డేలకు ఇండియా A స్క్వాడ్

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్.

### ఇరానీ కప్ కారణంగా స్టార్ ప్లేయర్స్ గైర్హాజరు

ఈ ఇండియా A జట్టులో రజత్ పటీదార్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ వంటి ప్రముఖ యువ ఆటగాళ్ల పేర్లు లేకపోవడానికి ప్రధాన కారణం ఇరానీ కప్. కాగా అక్టోబర్ 1 నుంచి ఇరానీ కప్ ప్రారంభం కానుండగా, ఈ ఆటగాళ్లు రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్‌లో ఉన్నారు. రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు రజత్ పటీదార్ కెప్టెన్‌గా, రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

### రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్

రజత్ పటీదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, ఆర్యన్ జుయాల్, రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్, తనుష్ కొటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాశ్ దీప్, అన్షుల్ కంబోజ్, సారంగ్. ఈ విధంగా బీసీసీఐ సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇస్తూ, యువ ఆటగాళ్లకు జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను నిరూపించుకునే గొప్ప అవకాశాన్ని ఇచ్చింది.

# ఏ స్థానంలో ఆడటం ఇష్టం?'మోహన్ లాల్'ను ప్రస్తావిస్తూ సంజుశాంసన్ సమాధానం

ఆసియా కప్‌లో భారత ఆటగాడు సంజు శాంసన్ బ్యాటింగ్ స్థానం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్ మినహా.. వన్‌డౌన్ నుంచి మిడిలార్డర్ వరకూ ఆడేశాడు. ఓ రెండు మ్యాచుల్లో అయితే బ్యాటింగ్ చేసే అవకాశమే రాకపోవడం గమనార్హం. తాజాగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆరుగురు బ్యాటర్లు ఔటైనా సరే అతడిని క్రీజ్‌లోకి పంపించలేదు. ఈక్రమంలో వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ అడిగిన ప్రశ్నకు సంజుశాంసన్ ఆసక్తికరంగా సమాధానం ఇచ్చాడు. ఈసందర్భంగా మలయాళం సీనియర్ నటుడు మోహన్‌లాల్‌ను ప్రస్తావించాడు.

### సంజయ్ మంజ్రేకర్:

చివరిగా ఓ ప్రశ్న అడుగుతా. టీ20ల్లో మూడు



సెంచరీలు నీ ఖాతాలో ఉన్నాయి. ఆ మూడు కూడా ఓపెనర్‌గానే వచ్చాయనుకుంటా.

### శాంసన్:

ఇటీవల మలయాళం ఇండస్ట్రీకి చెందిన మోహన్‌లాల్‌ను దేశంలో అత్యుత్తమ సినీ అవార్డు వరించింది. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన నటిస్తున్నారు. నేను కూడా దేశం తరఫున పదేళ్ల నుంచి ఆడుతున్నా. నేను కేవలం హీరో పాత్రలనే వేయాలనుకోవడం లేదు. కమెడియన్‌గా, విలన్‌గా.. ఇలా విభిన్న పాత్రలను చేయాలనుంది. నేను కేవలం ఓపెనర్‌గానే పరుగులు చేస్తానని చెప్పను. నాకు ఇష్టమైన ప్లేస్ వన్‌డౌన్. మిగతా స్థానాల్లోనూ ఎందుకు ప్రయత్నించకూడదు. నేను కూడా మంచి విలన్ అవుతా. (ఆఖర్లో 'సంజు మోహన్‌లాల్ శాంసన్' అంటూ నవ్వేశాడు)

మోహన్‌లాల్ కూడా తన కెరీర్‌లో కేవలం హీరో పాత్రలనే కాకుండా.. సపోర్టింగ్‌గా ఉండే రోల్స్‌లోనూ నటించాడు. దానిని గుర్తుచేస్తూ శాంసన్ ఇలా సమాధానం ఇవ్వడం అభిమానులను ఆకట్టుకుంది. దీనికి సంబంధించి వీడియో వైరల్‌గా మారింది.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# ట్రాన్స్‌పరెంట్ టాప్ లో అందాలతో గిలిగింతలు పెడుతున్న యాంకర్!

**అందులో భాగంగానే తాజాగా బ్లూ కలర్ ట్రాన్స్‌పరెంట్ టాప్ ధరించిన ఈమె దీనికి కాంబినేషన్లో జీన్స్ ప్యాంటు ధరించింది.**

**ట్రాన్స్‌పరెంట్ టాప్ లో అందాలతో గిలిగింతలు పెడుతున్న యాంకర్!**

సినీ హీరోయిన్ మాత్రమే కాదు బుల్లితెర యాంకర్స్.. బుల్లితెర నటీనటులు కూడా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ పెంచుకోవడానికి తెగ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే.అందులో భాగంగానే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ షో చేస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. అటు సీరియల్స్ లో నటించే నటీమణుల విషయాన్ని కాస్త పక్కన పెడితే.. ఇప్పుడు పలు షోల ద్వారా భారీ పాపులారిటీ సొంతం చేసుకొని యాంకర్ గా సత్తా చాటుతూ పేరు తెచ్చుకున్న లేడీ యాంకర్స్ సోషల్ మీడియాలో తెగ రచ్చ చేస్తున్నారు. అలాంటి వారిలో శ్రీముఖి కూడా ఒకరు అని చెప్పవచ్చు. ఈమె ఛానల్ తో సంబంధం లేకుండా అవకాశం వచ్చిన ప్రతి షోలో పాల్గొంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా బుల్లితెరపై ప్రసారమయ్యే పలు షోలలో హోస్ట్ గా వ్యవహరించడమే కాకుండా అవార్డు ఫంక్షన్లకు కూడా హోస్ట్ గా వ్యవహరిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అంతేకాదు సినిమా ఈవెంట్లకి కూడా స్పెషల్ గా హోస్టింగ్ చేస్తూ భారీగా సంపాదిస్తోంది అని కూడా చెప్పవచ్చు. బిగ్ బాస్ వంటి రియాల్టీ షోలలో కూడా కంటెస్టెంట్ గా పాల్గొన్న శ్రీముఖి.. తాజాగా బిగ్ బాస్ సీజన్ 9కి సంబంధించి కామనర్స్ సెలక్షన్ కోసం ఏర్పాటుచేసిన అగ్నిపరీక్ష అనే మినీ షోకి కూడా హోస్ట్ గా వ్యవహరించింది. ఇప్పుడు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అటు సాంప్రదాయంగా ఆకట్టుకుంటూనే ఇటు గ్లామర్ షో చేస్తూ రెండు వర్గాల అభిమానులను అలరిస్తోంది శ్రీముఖి. అందులో భాగంగానే తాజాగా బ్లూ కలర్ ట్రాన్స్‌పరెంట్ టాప్ ధరించిన ఈమె దీనికి కాంబినేషన్లో జీన్స్ ప్యాంటు ధరించింది. ఈమె మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేయడం కోసం వైట్ కలర్ షఉస్ ధరించిన శ్రీముఖి స్టైలిష్ గా ఉండడం కోసం గ్లాసెస్ కూడా ధరించింది. పైగా తన మేకోవర్ ను సింపుల్ జువెలరీ తో ఫుల్ ఫిల్ చేసింది అని చెప్పవచ్చు. మొత్తానికైతే శ్రీముఖి ట్రెండింగ్ అవుట్ ఫిట్ కి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఇక్కడ ట్రాన్స్‌పరెంట్ టాప్ ధరించేసరికి అందాలతో అభిమానులే కాదు ఫాలోవర్స్, నెటిజన్స్ కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని చెప్పడంలో సందేహం లేదు. అలా ఎప్పటికప్పుడు ఫ్యాషన్ లో సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది శ్రీముఖి. ప్రస్తుతం ఇన్స్టాగ్రామ్ లో 5 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ కలిగి ఉన్న ఈ చిన్నది.. బుల్లితెర రాములమ్మగా భారీ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.



# భావోద్వేగాలు, శక్తి కలిసిన పాత్ర




వర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఓజి' శుక్రవారం భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హ ష్మి విలన్‌గా నటిస్తుండగా, సలార్ ఫేమ్ శ్రియా రెడ్డి ముఖ్య పాత్రలో కనిపించనుంది. తాజాగా ఆమె తన పాత్ర గురించి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. "నా పాత్రలో భావోద్వేగాలు, శక్తి రెండు కలిసి ఉంటాయి. నా పాత్ర ప్రభావం చాలా భారీగా ఉంటుంది. సినిమాలో నేను పూర్తిగా మేకప్ లేకుండా నటించాను. అది సినిమాటోగ్రాఫర్ రవి కె. చంద్రన్ ఆలోచన. ఆయన పాత్ర సహజంగా కనిపించాలని కోరుకున్నారు. నాకూ అదే విజన్ ఉండటంతో ఎంతో సంతోషంగా ఆ నిర్ణయాన్ని అంగీకరించాను" అని శ్రియా రెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్‌తో పనిచేసిన అనుభవం గురించి మాట్లాడుతూ.. "పవన్‌కళ్యాణ్ మాటలు తక్కువే మాట్లాడుతారు. నేనూ అలానే ఉంటాను. రాజకీయ పనులను పక్కనబెట్టి ఆయన షఉటింగ్‌కి వస్తున్నారని నాకు తెలుసు. అందుకే ఎక్కువగా ఇబ్బంది పెట్టలేదు. అయితే సెట్‌లో సినిమాకి సంబంధం లేని ఎన్నో విషయాలు మేము చర్చించుకున్నాం" అని శ్రియా రెడ్డి చెప్పారు.

# కోలీవుడ్ సినీనటుడు జయం రవి ఇల్లు వేలం బ్యాంకు నోటీసులు

బెంగళూరు : కోలీవుడ్ సినీనటుడు రవి మోహన్ (జయం రవి) కి సంబంధించిన కారు, ఇల్లును వేలం వేసేందుకు బ్యాంక్ అధికారులు నోటీసులు ఇచ్చారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణానికి ఈఎంఐలు ఆయన చెల్లించికపోవడంతో రవి ఇల్లు, ఆఫీస్ వద్ద అధికారులు నోటీసులు అంటించారు. అందుకు సంబంధించిన వార్త కోలీవుడ్‌లో వైరల్ అవుతుంది. భార్య ఆర్తితో జయం రవి విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి విదితమే. సుమారు ఏడాది నుంచి వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. విడాకుల కేసు కోర్టులో ఉండగానే రవి తన స్నేహితురాలు, గాయని కెనీషాతో ఉంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రవి మోహన్ సుమారు మూడేళ్ల క్రితం చెన్నై తూర్పు తీర రోడ్డులో ఒక బంగ్లా కొన్నారు. కొంతకాలం పాటు తన భార్య ఆర్తి, పిల్లలతోనే అక్కడ నివసించారు. అయితే, కుటుంబ విభేదాల వల్ల ఆ ఇంటి నుంచి రవి మోహన్ బయటకు వచ్చేశారు. ప్రస్తుతం ఆ ఇంట్లో పిల్లలతో ఆర్తి మాత్రమే నివసిస్తున్నారు. ఈ పరిస్థితిలో, రవి మోహన్ గత 10 నెలలుగా తన ఇంటి కోసం తీసుకున్న రుణానికి సంబంధించిన ఈఎంఐ మొత్తాన్ని చెల్లించలేదని తెలుస్తోంది. రూ.7.64 కోట్ల లోన్ మొత్తాన్ని చెల్లించాలని బ్యాంక్ అధికారులు నోటీసులు పంపారు. తేనాంపేటలోని సెమేయర్స్ రోడ్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని రవి మోహన్ స్టూడియోలో కూడా నోటీసులు అతికించారు. రుణం తిరిగి చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా నోటీసులో అధికారులు పేర్కొన్నారు. తదనంతరం, తేనాంపేటలోని కెమియర్స్ రోడ్డులోని రవి మోహన్ స్టూడియోస్ కార్యాలయంలో బ్యాంకు ఉద్యోగులు అతికించిన నోటీసును కార్యాలయ సిబ్బంది వెంటనే చించివేయడంతో గందరగోళం చెలరేగింది. దీనికి సంబంధించి సినీనటుడు రవి మోహన్ సరైన వివరణ ఇస్తారని వార్తలు వచ్చాయి. ఈ సంఘటన సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. బ్యాంకు అధికారులు ఇల్లు వేలం వేస్తే ఆర్తి తన పిల్లలతో ఎక్కడ ఉంటుందనేది ప్రశ్నగా మారింది. ఇలాంటి సమయంలో నెటిజన్లు కూడా రియాక్ట్ అవుతున్నారు. ఆడపిల్లకు సొంతంగా ఇల్లు లేదు తెలుసా..? అంటూ ఒక యంగ్ రచయిత చెప్పిన మాటలను కోట్ చేస్తున్నారు. ఒక ఆడపిల్లకు ఇలాంటి సందర్భం ఎదురైతే ఆమె చెప్పిన మాటలు నిజమే కదా అనిపిస్తుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. తాళి కట్టిన భార్యకు ఇల్లు లేకుండా రోడ్డు మీదకు తెచ్చేలా జయం రవి చేస్తున్నారంటూ విమర్శలు వస్తున్నాయి.




# 'అఖండ 2' షూటింగ్ పూర్తి?



'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను నాలుగోసారి కలిసి పనిచేస్తున్న హై- ఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం'. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. అయితే తాజాగా హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో 600 మంది డ్యాన్సర్లతో అదిరిపోయే మాస్ సాంగ్‌ను చాలా గ్రాండ్‌గా తెరకెక్కించారు. అయితే మేకర్స్ ఈ చిత్రం షఉటింగ్ పూర్తి చేసి గుమ్మడికాయ కొట్టేసినట్టుగా తెలిసింది. దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా బయటకి రావాల్సి ఉంది. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇక 'అఖండ 2: తాండవం' రిలీజ్ డేట్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.

## 'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' ట్రైలర్ విడుదల



తనకు ఎదురైన సవాళ్లను మహిళా గేమ్ డెవలపర్ ఎలా అధిగమించిందన్న పాయింట్‌తో 'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' అనే వెబ్ సిరీస్ తెరకెక్కింది. శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో ప్రధానపాత్రలో నటించారు. కావ్య అనే పాత్రలో ఆమె కనిపించనున్నారు. రాజేష్ ఎం సెల్వ ఈ సిరీస్‌కి దర్శకత్వం వహించారు. అక్టోబర్ 2 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.

## కోర్టుని ఆశ్రయించిన నాగార్జున



'కొంత మంది తన ఫొటో, పేరును వాడుకుంటున్నారని.. తన అనుమతి లేకుండా తన పేరు గాని, ఫొటోలు గాని వాడకుండా ఆదేశాలు ఇవ్వాల'ని నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినీ నటుల అనుమతి లేకుండా వారి పేరును వాడుకోవద్దని గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. పిటిషన్‌లో నాగార్జున పేర్కొన్న ప్రకారం, అనధికారికంగా అతని పేరుతో అనేక వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రచారం అవుతున్నాయి. అలాగే, అతని లైక్నెస్‌తో ఏఐ ఆధారంగా వీడియోలు, కంటెంట్ రూపొందించడం, అనధికారిక వాణిజ్య ప్రకటనల్లో ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవలి సందర్భాలలో బాలీవుడ్ నటులు ఐశ్వర్య రారు బచ్చన్, అభిషేక్ బచ్చన్‌లకు కూడా వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం కోర్టుని ఆశ్రయించారు.

# 2026లో 'వడ చెన్నై 2'



ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్‌లో 2018లో తెరకెక్కిన చిత్రం 'వడ చెన్నై'. ఈ చిత్రానికి సీక్వెల్ త్వరలో రాబోతోంది. ప్రస్తుతం వెట్రిమారన్ శింబుతో సినిమా చేస్తున్నారు. ఈ చిత్రం పూర్తవగానే 'వడ చెన్నై 2'ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ గతంలో చెప్పారు. తాజాగా ధనుష్ ఈ సినిమా గురించి ఓ ప్రకటన చేశారు. 'వడ చెన్నై 2' షఉటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామ'ని ఆయన చెప్పారు. 'వడ చెన్నై' ఫస్ట్ పార్టులో అండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339